# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన-3 14, ఫిబ్రవరి, 2015

## మధ్యాహ్నం సెషన్

మున్సిపాలటీలపై నిర్వహించిన సమావేశంలో ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు గారు ఈ క్రింది సూచనలు చేశారు. నిర్ణయాలు తీసుకున్నారు. అభిప్రాయాలు చెప్పారు.

1. మున్సిపాలిటీల అంశాలపై అధ్యయనం చేసి ప్రభుత్వానికి సూచనలు చేయడానికి కేబినెట్ సబ్ కమిటీని వేస్తాం.
2. పట్టణాలలో చేపట్టే ప్రభుత్వ నిర్మాణాలకు అవసరమయ్యే ఇసుకను తెప్పించుకునే అధికారం మున్సిపల్ ఛైర్‌పర్సన్, మేయర్లకు ఇస్తాం.
3. చెత్తను సేకరించడానికి అవసరమయ్యే ట్రాక్టర్లను ప్రభుత్వం సమకూరుస్తుంది.
4. బాగా పనిచేసే కమిషనర్లకు ఆక్సిలేటరీ ప్రమోషన్స్ ఇస్తాం.
5. ఐదేళ్ల వరకూ అవిశ్వాసం లేకుండా చట్టం తెస్తాం.
6. అన్ని పట్టణాల్లో స్థిరాస్తుల విలువ అంచనాలు తాజాగా రూపొందించాలి.
7. హరితహారం కింద చెట్లు పెంచడానికి అనువైన స్థలాలను ఎంపిక చేయాలి.
8. స్మృతి వనాలను ఏర్పాటు చేయాలి.
9. మున్సిపాలిటీలలో నర్సరీలు ఉండాలి.
10. ఎల్ఇడి లైట్లు వాడాలి.
11. లే అవుట్ చేసిన స్థలాల్లో కమ్యూనిటీ కోసం వదిలిన స్థలాలను మున్సిపాలిటీలు స్వాధీనం చేసుకోవాలి.

12. సినిమా థియేటర్ల నుంచి వినోద పన్ను మున్సిపాలిటీలే వసూలు చేయాలి.

13. మురికి కాలువలు చెరువుల్లో కలవకుండా చూడాలి.

14. సొంత భవనాలు లేని మున్సిపాలిటీల వివరాలు తీసుకోవాలి.

15. స్వచ్ఛ భారత్ ద్వారా పట్టణాల్లో చేపట్టే కార్యక్రమాలపై ప్రతిపాదనలు రూపొందించాలి.

---

సిపిఆర్ఓ టు సిఎం